క్లుప్తంగా

మంత్రి బొత్స పర్యటన వాయిదా

మెరకముడిదాం: పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ మండలంలో శనివారం పర్యటించాల్సి ఉంది. కానీ కొన్ని అనివార్య కార ణాల వల్ల ఆయన పర్యటన ఈనెల 26వ తేదీకి వాయిదా పడినట్టు మండల వైఎస్సార్ సీపీ నాయకుడు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ శుక్ర వారం ఓ ప్రకటనలో తెలిపారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

మెరకముడిదాం: గర్భాం మోడల్‌స్కూల్‌లో 7,8,9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డి.వి.ఎస్.అరుణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి పాఠశాల విద్యా కమిష నర్ ఉత్తర్వుల మేరకు పరీక్ష నిర్వహించి ఎం పిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరా లకు పాఠశాలలో సంప్రదించాలని సూచిం చారు.

జిల్లా పశుగణాభివృద్ధి సంఘం డైరెక్టర్‌గా లక్ష్మణ్



వైఎస్సార్‌సీపీ నాయకుల చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకుంటున్న లక్ష్మణ్

చీపురుపల్లిరూరల్(గరివిడి): జిల్లా పశుగణాభి వృద్ధి సంఘం డైరెక్టర్‌గా గరివిడి మండలం వి.పి.రేగ గ్రామానికి చెందిన గుంటుబారిక లక్ష్మణ్‌ను నియమిస్తూ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వహణ అధికారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణం నాయుడు ఆయనకు ఉత్తర్వులను అందజే శారు.నాయకులు యడ్ల అప్పారావు,పొన్నాడ కుమార్, గేదెల ఆదినారాయణ, పోలీసినా యుడు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో రోడ్డు పునరుద్ధరణ



గర్భాం రోడ్డు నుంచి దత్తిరాజేరుకు పునరుద్ధరించిన రోడ్డు

దత్తిరాజేరు: గర్భాం రోడ్డు నుంచి మండల కేం ద్రం దత్తిరాజేరును అను సంధానించే బీటీ రోడ్డు సమస్యకు ఎట్ట కేలకు పరిష్కారం లభిం చింది. కిలోమీటర్ మేర రోడ్డు పూర్తిగా గోతులు తేలి అధ్వానంగా తయారు కావడం తో ఎన్నో ఏళ్లుగా ప్రజలు రాకపోకలు సాగిం చేందుకు ఇబ్బందులు పడేవారు. సమస్యను 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమా నికి మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు స్థానికులు వివరిం చారు. రోడ్డు పునరుద్ధరణ చేపడతా మని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులకు ఏఎంసీ నిధులు రూ.35 లక్షలు మంజూరు చేయించారు. ఈనెల 21 నాటికి రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. దీంతో దత్తిరాజేరు గ్రామస్తు లతో పాటు మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రజలు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని



మాట్లాడుతున్న ఎస్‌ఆర్పీ మాధవ్

గజపతినగరం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పని కల్పిస్తోందని సా మాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్‌పర్సన్ (ఎస్‌ఆర్పీ) మాధవ్ అన్నారు. గజపతినగరం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామసభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామంలో చెరువులు, కాలువల పనులు పూర్తయి పోయి, పనులు లేకుంటే గ్రామానికి 5 కిలోమీటర్ల దూరం లోపు వరకు వెళ్లి ఉపాధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. వేతనదారుల మస్టర్లు తప్పులు, తడకలు లేకుండా మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెం ట్లు చూసుకో వాలని అన్నారు. పని ప్రదేశంలో తాగునీరు, మెడికల్ కిట్లు, టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశిం చారు. ఏపీఓ సీహెచ్.రామారావు, వైస్ సర్పంచ్ కర్రిరాము నాయుడు, నాయకుడు కర్రి నానాజీ, పం చాయతీ కార్యదర్శి ఎం.రమణ పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



శృంగవరపుకోట: భారీ ఊరేగింపుతో ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు స్వాగతం పలుకుతున్న ప్రజలు



శృంగవరపుకోట: ఎస్.కోటలో లబ్ధిదారులకు పథకాలకు సంబంధించిన బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహ న్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా గడప గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కడు బండి శ్రీని వాసరావు తెలిపారు. ఎస్.కోటలోని సచి వాలయం-3 పరిధిలో శుక్రవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వ హించారు. ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలి కారు. నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కు మార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారు లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని విచారించి వాటిని పరిష్కరిస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లా డుతూ సీఎం జగన్ ఆదేశాలతో మీసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గడప గడ పకూ వస్తున్నామని అన్నారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని చెప్పారు. అనంతరం కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గంలోని 5 మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులకు ఎస్.కోట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్ సన్మానిం చారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీలు దొగ్గ సత్యవంతుడు, నీలంశెట్టి గోపెమ్మ, గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, రాష్ట్ర ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, గొర్లె రవికుమార్, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రహ్మాన్, నాయకులు కె.అప్పయ్య, మజ్జి శేఖర్, , కె.జయశంకర్, డి.పార్వతి, మోపాడ కోటి, పి.జగదీ ష, పలు గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎం పీటీసీలు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు మేలు చేసేలా పాలన



గుర్ల: ముద్దాడపేటలో పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, నాయకులు

చీపురుపల్లిరూరల్: అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తు న్నారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీని వాసులనాయుడు అన్నారు. కర్లాం పంచాయతీ పరిధి చింతలపేట గ్రామంలో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారు లతో కలిసి నిర్వహించారు. ఇం టింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ కె.రామకష్ణరాజు, ఈఓపీఆర్డీ అన్న పూర్ణాదేవి, జేఈ రమేష్, ఏపీఎం రాజశేఖర్, నాయకులు బాణాన శ్రీనివాసరావు, బాణాన రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆ ఘనత సీఎం జగన్‌దే...



చీపురుపల్లిరూరల్: చింతలపేటలో లబ్ధిదారు లకు సీఎం జగన్ సందేశ పత్రాన్ని అందజేస్తున్న నాయకులు,అధికారులు

గుర్ల: ఇంటింటికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎ స్సార్‌సీపీ నాయకు లు పొట్నూరు సన్యాసినా యుడు అన్నారు. ముద్దాడపేటలో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముద్దాడ పేటను ప్రత్యేక పంచాయతీ చేశామన్నారు. సర్పం చ్‌లు పల్ల సురేష్, సారిక గోవింద్, ఎంపీటీసీ మణ్యపురి రామారావు, ఈఓపీఆర్డీ గాయత్రి, నాయకులు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, జమ్ము స్వామినాయుడు పాల్గొ న్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



గజపతినగరం: మాట్లాడుతున్న ఎస్ఐ గంగరాజు



వేపాడ: అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజేష్

గజపతినగరం: విద్యార్థులు మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చక్కగా చదువు కోవాలని ఎస్ఐ గంగరాజు సూచించారు. 'డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా...' కార్యక్రమంలో భాగం గా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. గంజాయి, గుట్కా, ఖైనీ, తదితర మత్తుపదార్థాలతో కలిగే నష్టాలను వివరిం చారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినట్టు తెలిస్తే 14500 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందిం చాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్.వి జయకుమారి, ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్.వి.సన్యా సిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినులకు అవగాహన

వేపాడ: మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై వల్లం పూడి ఎస్ఐ రాజేష్ వేపాడ సాంఘిక సంక్షేమ గురు కుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు శుక్ర వారం అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్ ఉన్నవా రంతా దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఫ్లోరెన్స్, ఉపాధ్యాయి నులు పాల్గొన్నారు.

రూ.4.50 లక్షలతో ఇంటింటి కుళాయిలు



ఇంటింటి కుళాయిలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు

వేపాడ: జాకేరు గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 4.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటిం టి కుళాయిలను ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు శుక్రవారం ప్రారంభించారు. అనంత రం రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ బి.ఎస్. ఎస్.కె. పట్నాయక్, ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మి, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, ఎంపీటీసీలు టి.వి.ర మణ, సత్యనారాయణ, గ్రామపెద్ద బుద్దా అప్పల నాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేద్దాం



శృంగవరపుకోట: 'జగనన్న సురక్ష' కార్యక్రమం లక్ష్యాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపించేం దుకు, పథకాలు అందని వారికి లబ్ధి చేకూ ర్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని సమష్టిగా విజయవం తం చేద్దామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు అన్నారు. ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించగా, మండల పరిషత్ కార్యాలయాలు, సచివాల యాల్లో సీఎం ప్రసంగాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు లైవ్‌లో వీక్షించారు.మండల, సచివాలయాల ఉద్యోగులకు ఎంపీడీఓలు, ఎంపీపీలు కార్యక్రమం లక్ష్యాలను, చేప ట్టాల్సిన విధానాన్ని వివరించారు. ఎస్.కో టలో నూకాలమ్మ ఆలయం వద్ద ఏర్పాటు పార్టీ నాయకులు, మండల అధికారులతో ఎమ్మెల్యే కడుబండి సమావేశం నిర్వహించి 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: రామలింగాపురం సచివాలయంలో అధికారులతో కలిసి సీఎం సందేశాన్ని వింటున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



బొండపల్లి: గొట్లాం సచివాలయంలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న నాయకులు, సచివాలయ ఉద్యోగులు



శృంగవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎంపీపీ సోమేశ్వరరావు, తదితరులు



ఎల్.కోట: సచివాలయ, మండల ఉద్యోగులకు దిశా నిర్దేశం చేస్తున్న ఎంపీడీఓ శారదాదేవి



వేపాడ: ఎంపీడీఓ కార్యాయలంలో సీఎం సందే శాన్ని వింటున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



గజపతినగరం: ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం ప్రసంగాన్ని వింటున్న అధికారులు .ప్రజాప్రతినిధులు



దత్తిరాజేరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, అధికారులు



చీపురుపల్లి: సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, అధికారులు

భవన నిర్మాణాలను పూర్తి చేయండి



అధికారులతో సమావేశమైన జెడ్పీటీసీ తవుడు

గజపతినగరం: గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిన ప్రభుత్వ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీటీసీ గార తవుడు అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఇంజినీరింగ్ అధికారులు, సర్పంచ్ లతో శుక్ర వారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ రైతుభరోసా, హెల్త్ వెల్‌నెస్ కేం ద్రాల భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలని అన్నారు. నిర్మాణాలు పూర్తి చేసిన వాటికి బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. పీఏసీఎస్ అధ్య క్షుడు కరణం ఆదినారాయణ, తుమికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాథరావు, ఎంపీడీఓ కిశోర్ కుమార్, పం చాయతీ రాజ్ ఏఈ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



దుకాణంలో విత్తనాల స్టాకును పరిశీలిస్తున్న అధికారులు

చీపురుపల్లి: రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని రాజాం వ్యవసాయశాఖ ఏడీ కె.చంద్రరా వు హెచ్చరించారు. చీపురుపల్లి ఎస్ఐ ఏ.సన్యాసి నాయుడు, ఏఓ సీహెచ్.రఘునాథ్‌లతో కలిసి పట్ట ణంలోని విత్తన దుకాణా ల్లో శుక్రవారం తనిఖీలు చేశారు. స్టాకు, రికార్డుల్లో పొందుపరిచిన వివరా లను పరిశీలించారు. విత్తనాల కృత్రిమ కొరత సృ ష్టించరాదని, ఎంఆర్పీకే విక్రయించాలని దుకాణాల యజమానులకు తెలిపారు. అధిక ధరలకు విక్రయి స్తే దుకాణాల లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ధ్రు వీకరించి న కంపెనీల విత్తనాలనే విక్రయించాలని, దుకాణా లకు స్టాకు వచ్చిన వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

మండల పరిషత్ ఏఓల బాధ్యతల స్వీకరణ



చీపురుపల్లి: ఏఓ ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, అధికారులు



బొండపల్లి: ఏఓ వెంకటరమణకు శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు



నరసింహం, జామి ఏఓ

చీపురుపల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయ అడ్మి నిస్ట్రేటివ్ అధికారి(ఏఓ)గా ప్రవీణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇదే కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్‌గా ఇంతవరకు విధులు నిర్వ ర్తించి, ఏఓగా పదోన్నతి పొందారు. ఆయనకు ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనం తం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, కార్యాలయ సి బ్బంది అభినందనలు తెలిపారు.

జామి మండల పరిషత్ ఏఓగా నరసింహం

జామి: మండల పరిషత్ ఏఓగా వి.నరసింహం శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు.చీపురుపల్లి ఆర్‌ఈ సీఎస్‌లో ఏఓగా పనిచేసిన ఈయన బదిలీపై ఇక్క డికి వచ్చారు. ఇక్కడ ఏఓగా పనిచేసిన రత్నాకుమారి ఎంపీడీఓగా పదోన్నతిపై బదిలీ అయ్యారు.

బొండపల్లి ఏఓగా వెంకటరమణ

బొండపల్లి: మండల పరిషత్ కార్యాలయ ఏఓగా డి.వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించా రు. ఈయన ఇదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెం ట్‌గా పనిచేసి ఏఓగా పదోన్నతి పొందారు. ఈయ నకు ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, సిబ్బంది శుభా కాంక్షలు తెలిపారు.

విత్తన మొలకశాతం పరీక్షించుకోండి



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

గజపతినగరం రూరల్: ప్రభుత్వం రాయితీపై అంది స్తున్న విత్తనాల మొలకశాతాన్ని పరీక్షించుకోవాలని, 80 కంటే తక్కువ శాతం మొలక ఉంటే తక్షణమే విత్తనాల బ్యాగులను మార్చుకోవాలని రైతులకు గజపతినగరం ఏడీఏ మహారాజన్ సూచించారు. మండలంలోని కొత్తబగ్గాం రైతు భరోసా కేంద్రంలో రైతులకు రాయితీపై వరి విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ కౌలు రైతులు తమ పరిధిలోని వీఆర్‌ఓల ద్వారా కౌలు గుర్తింపు కార్డులు పొందాలని సూచిం చారు. నాయకులు పల్లి సంజీవరావు, ఏఓ ధనలక్ష్మి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

వెలుగు సీసీ సస్పెన్షన్

లక్కవరపుకోట: కళ్లేపల్లి గ్రామంలో డ్వాక్రా సంఘా లకు సంబంధించి జరిగిన ఆర్థిక అక్రమాలకు సం బంధించి వెలుగుసీసీ మైచర్ల ఈశ్వరరావును సస్పెం డ్ చేశామని వెలుగు ఏరియా కో-ఆర్డనేటర్ ఎస్.ఆ దియ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్లెప ల్లికి చెందిన బుక్ కీపర్ గోకేడ మహేశ్వరి హత్యకు గురికావడం, ఈ కేసులోగ్రామానికి చెందిన గాడి చి న్నతల్లి జైలుకెళ్లిన విషయం తెలిసిందే. గ్రామంలో మహిళా సంఘాల నిధులను పక్కదారి పట్టించిన వి షయంపై అధికారులు విచారణ చేయగా, అప్పటి సీసీ ఈశ్వరరావుపై స స్పెన్షన్ వేటు ప డగా ,పర్యవే క్షణ లోపం కారణంగా ప్రస్తుత సీసీ యు.కోటరావుకి షోకాజ్‌నోటీస్‌ను జారీ చేశారు. హత్యకేసులో నింది తురాలు గాడి చిన్నతల్లిని విధుల నుంచి బహిష్కరిం చడంతో పాటు ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చే యాలని కళ్లెపల్లి గ్రామైక్య సంఘానికి ఆదేశించారు.

పూర్ణానంద స్వామిపై చర్యలకు డిమాండ్

శృంగవరపుకోట: మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ పూర్ణానంద స్వామిపై కఠిన చర్యలు తీసుకో వాలని ఏపీ మహిళా సమాఖ్య సభ్యులు శుక్రవారం సాయంత్రం ఎస్.కోట దేవీ జంక్షన్‌లో రాస్తారోకో చేశారు. మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మాణిక్యం మాట్లాడుతూ మైనర్ బాలికపై ఘాతు కానికి ఒడిగట్టిన స్వామీజీని, మహిళా సమాఖ్య నేత లపై చేయి చేసుకున్న ఎస్ఐ వనజాక్షిపై చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు. సమాఖ్య నేతలు షేక్ చాంద్‌బీ బీ, ఏ.పార్వతి,వి.లక్ష్మి ఏ.ఉమ, షేక్ గౌరి, పి. వినీల, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

వేపాడ: బొద్దాంలో ఉపాధి పనులను ఎంపీ డీఓ బి.ఎస్.ఎస్.కె. పట్నాయక్ శుక్రవారం పరిశీలించా రు. వేతనదారులతో మాట్లాడి వారి సమస్యలు తె లుసుకున్నారు. నిబంధనల ప్రకారం పనిచేస్తే గరిష్ఠ వేతనం అందుతుందని అన్నారు.

రచ్చబండ నిర్మాణానికి భూమిపూజ

చీపురుపల్లిరూరల్: విశ్వనాథపురంలో మండల పరి షత్ నిధులు రూ.2 ల క్షలతో రచ్చబండ ని ర్మాణానికి వైఎస్సా ర్ సీపీ మండల నాయకు లు ఇప్పిలి అనంతం, వలిరెడ్డిశ్రీనివాసుల నాయుడు శుక్ర వారం భూమి పూజ చేశారు. సర్పంచ్ రఘుమండ త్రినాథ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రేవ ల్ల సత్తిబాబు, మాజీ ఎంపీటీ సీ రవిశంకర్, ప్రభాత్ పాల్గొన్నారు.

జాకేరుకు ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం

వేపాడ: జాకేరు గ్రా మానికి కాటపల్లి దేవి ని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా అధికా రులు నియమించారు. ఆమెకు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు శుక్రవారం ని యామక ఉత్తర్వులు అందజేశారు. ఇది వరకు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేసిన కాటపల్లి శ్రీను మృతి చెంద డంతో ఆయన భార్య దేవీని ఆ స్థా నంలో నియమిం చినట్లు ఎంపీడీఓ పట్నాయక్, ఏపీఓ ఆదిలక్ష్మి తెలి పారు. వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఎంపీటీ సీలు టి.వి.రమణ, సత్యనారాయణ, గ్రామపెద్ద బుద్దా అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు, టీపీ గణేష్ పాల్గొన్నారు.

పాడిరైతులకు పశుబీమాపై అవగాహన

శృంగవరపుకోట: వైఎస్సార్ పశు బీమా పథకంపై ధ ర్మవరంలో పాడిరైతులకు జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వరరావు శుక్రవారం అవగాహ న కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ 20శాతం ప్రీమియం రైతులు చెల్లిస్తే, 80 శా తం ప్రభుత్వం తన వాటాగా చెల్లించి, మూడేళ్ల పా టూ పశువులకు ఇన్స్యూరెన్స్ చేయిస్తుందని చెప్పారు. డ్రాక్టర్ వై.వి.రమణ, డాక్టర్ కన్నంనాయుడు, సహా య సంచాలకులు బి.చలపతిరావు, ధర్మవరం పశు వైద్యాధికారి జి.హేమ పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ ఏర్పాటులో వివాదం

బొండపల్లి: కనిమెరకలో ఎస్‌డబ్ల్యూపీసీ (చెత్త నుం చి సంపద తయారీ కేంద్రం) ఏర్పాటుకు గ్రామ స ర్పంచ్ సిరిపురం ఆదినారాయణ, గ్రామస్తులు శుక్ర వారం స్థలాన్ని చదును చేయడంతో రయింద్రాం గ్రామానికి చెందిన కొంతమంది పనులను అడ్డుకు న్నారు. కనిమెరక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని ఎస్‌డబ్ల్యూపీసీకి తహసీల్దార్ కేటాయించిన తర్వాతనే పనులు ప్రారంభించామని, పనులను అ డ్డుకోవడం తగదని కనిమెరక గ్రామస్తులు రయిం ద్రాం గ్రామస్తులతో చెప్పగా.. ఇక్కడ ఎస్‌డబ్ల్యూపీసీ ఏర్పాటు చేస్తే తాము ఇబ్బందులు పడక తప్పదని రయింద్రాం గ్రామస్తులు అన్నారు. ఎస్‌డబ్ల్యూపీసీకి చదును చేసిన స్థలం వద్దే ఇరువర్గాల వారు శుక్ర వారం మధ్యాహ్నం వరకు ఉండటంతో వివాదం నెలకొంది. విషయాన్ని కనిమెరక వీఆర్‌ఓ రవి, పం చాయతీ కార్యదర్శి సత్యవతి తహసీల్దార్ ప్రసాద్‌కు, పోలీసులకు తెలియజేశారు. పోలీసుల జోక్యంతో పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి.